# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **దీ.28-07-2025** సోమవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 25-07-2025.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/125- దీ.28-06-2025 శనివారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/126- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-j2, dt.31-12-2015 ప్రకారము రూ.5,00,000/-ల లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, dt.17-02-2025, U.O.Note Rc.E.O.A.No.22/2018, dt.08-04-2025 మరియు U.O.Note Rc.E.O.A.No.22/2018, dt.19-05-2025 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్–1 ఇంజనీరింగ్ విభాగము నందు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన అత్యవసర పనులను వర్క్సు డివిజన్–1 ఇంజనీరింగ్ విభాగము చేపట్టుట జరిగినది. మొత్తము 62 పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున**,** విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్–1 ఇంజనీరింగ్ విభాగము నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 62 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరిచి స్థాయీ సంఘము వారి Ratifiation ఆమోదము కొరకు ఉంచటమైనది.
(Rc.E6-108353/2024)

3/127- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 41వ డివిజన్ నందు సభాపతి రోడ్డును CC రోడ్డుగా నిర్మించవలసినదిగా గౌరవ 41వ డివిజన్ కార్పొరేటర్ గారు తమ లేఖ ద్వారా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.47,05,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 41వ డివిజన్ నందు సభాపతి రోడ్డును CC రోడ్డుగా నిర్మించుటకు.<br>CC రోడ్డు పొడవు : 245.00 Mt.<br>,, వెడల్పు : 5.08 Mt. | 47.05 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.47,05,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.
(Rc.E6-109408/2025)

4/128- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము నందలి పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు ఇచ్చుటకుగాను ది.02-05-2025న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును జారీచేసి, ది.04-05-2025న దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము ది.15-05-2025వ తేది సాయంత్రము 4.00 గం.లకు టెండరు కమిటీ ఆధ్వర్యములో ఎస్టేట్ విభాగము నందు బహిరంగ వేలము నిర్వహించడమైనది. టెండరు నందు పాల్గొనిన సింగిల్ టెండరుదారుడు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండర్ల నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

**<u>పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము:</u>**

| వ. నెం. | టెండరుదార్లుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | షేక్ నదీం అహ్మద్, S/o. షేక్ నూర్ అహ్మద్ | 3,34,800/- | **<u>3,55,786/-</u>** | 3,50,000/- | 83,700/- | సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరు దారుడు |

శ్రీ షేక్ నదీం అహ్మద్, S/o. షేక్ నూర్ అహ్మద్ గారు సీల్డ్ టెండరు నందు రూ.3,55,786/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.20,986/-లు అదనముగా ఉన్నది.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) (Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు యిచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశమునకు శ్రీ షేక్ నదీం అహ్మద్, S/o షేక్ నూర్ అహ్మద్ గారు టెండరు-కం-బహిరంగ వేలములో సీల్డ్ టెండర్ నందు హెచ్చు మొత్తము రూ.3,55,786-/లు ఆఫర్ చేసినందున, GSTని మినహాయించుచూ మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.88,947/- (రూ.29,649/- X 3 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ షేక్ నదీం అహ్మద్, S/o షేక్ నూర్ అహ్మద్ గారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది .
(Rc.N2-112806/2021 – E.No.49776)

5/129- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ట్రయాంగిల్ పార్కు కమ్యూనిటీ హాలు, భవానీపురంలోని 1,550 చ.అడుగుల విస్తీర్ణము గల భవనమును స్పెషల్ ఎన్ ఫోర్సుమెంటు బ్యూరో (SEB) వారికి స్టేషన్ వసతి ఏర్పాటునకు G.O.Ms.No.37, ఫైనాన్సు డిపార్టుమెంటు, ది.07-03-2016 ప్రకారము, నెల అద్దె రూ.23,250/-లుగా నిర్ణయించి, ది.14-02-2023 నుండి

13-02-2026 వరకు 3 సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించుచూ తీర్మానించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-23/214, ది.18-03-2023ను చదవడమైనది.

అందుపై, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విభాగమును పునర్నిర్మించిందని, తదనుగుణంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విభాగం అనే పేరును తొలగించి, G.O.Ms.No.188, రెవెన్యూ (ఎక్సైజ్) డిపార్టుమెంటు, ది.13-09-2024 ప్రకారం, సదరు శాఖను ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖగా పేరు మార్చినందున, నెలవారీ అద్దె చెల్లించుటకు ముందస్తు స్టాంపు రసీదులలో డిపార్ట్మెంట్ పేరును స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోకు బదులుగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గా పేరు మార్పు చేయుచూ, అద్దెకు సంబంధించిన ముందస్తు స్టాంపు రసీదులు 10/2024 నుండి ఇప్పటి వరకు ముందస్తు స్టాంపు రసీదులను జారీ చేయాలని జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ వారు కోరియున్నారు.

భవానీపురంలోని ట్రయాంగిల్ పార్కు కమ్యూనిటీ హాలునకు స్పెషల్ ఎన్ ఫోర్సుమెంటు బ్యూరో (SEB) వారు నెలవారీ అద్దె రూ.23,250/-లను 02/2023 నుండి 09/2024 వరకు బకాయి లేకుండా చెల్లించియున్నారు. 10/2024 నుండి అద్దె చెల్లించియుండలేదు.

కావున, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ వారు కోరిన ప్రకారము మరియు G.O.Ms.No.188, రెవెన్యూ (ఎక్సైజ్) డిపార్టుమెంటు, ది.13-09-2024 ప్రకారం, భవానీపురంలోని ట్రయాంగిల్ పార్కు కమ్యూనిటీ హాలు భవనమునకు స్పెషల్ ఎన్ ఫోర్సుమెంటు బ్యూరో (SEB) పేరుకు బదులుగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ వారి పేరుతో నెల అద్దె రూ.23,250/-లపై 10/2024 నుండి అడ్వాన్సు స్టాంప్ రశీదులను జారీ చేయు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-107054/2014 – E.No.29548)

6/130- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం (IGMC Stadium Complex) నందలి షాపు నెం.26 (ST) & 47 (SC) షాపులను లీజుకు కేటాయించుటకు ది.04-05-2025న దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.15-05-2025న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా, షాపు నెం.26 (ST)నకు 7 మంది & షాపు నెం.47 (SC)నకు 8 మంది టెండర్లు దాఖలు చేసియున్నారు. టెండరు కమిటీ వారి ఆధ్వర్యములో సదరు షాపులకు నిర్వహించిన టెండరు-కం-బహిరంగ వేలములో షాపుల వారీగా టెండరుదారులు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 26 (ST) 132 Sft. | Garika Amruth Kaur, C/o G.Mahesh Babu, Cell No. 9849413584 & 7989035057. | 2,79,162/- | 4,28,924/- | **35,80,000/-** | 69,791/- | 330/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | | Bhukya Syam Prasad Naik, S/o B.Srinivasa Rao, Cell No.9603167308 | 2,79,162/- | 4,50,000/- | **35,70,000/-** | 69,791/- | 330/- | 2వ టెండరుదారుడు |
| 3 | | Garika Durga Prasad, S/o G.Sitha Ramaiah, Cell No.7989035057. | 2,79,162/- | 4,38,924/- | **33,80,000/-** | 69,791/- | 330/- | -- |
| 4 | | Bhukya Shirisha, D/o B.Ravindra, Cell No.8143879191. | 2,79,162/- | 8,00,000/- | **28,20,000/-** | 69,791/- | 330/- | -- |
| 5 | | Bhukya Lalitha Devi, C/o B.Hemla, Cell No.9440428619. | 2,79,162/- | 10,09,999/- | **18,50,000/-** | 69,791/- | 330/- | -- |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 6 | | Bhukya Surya Prakash, S/o B.Siva Kumar, Cell No.9959403590. | 2,79,162/- | 7,50,000/- | **11,30,000/-** | 69,791/- | 330/- | -- |
| 7 | | Bajatra Nagaraju, S/o Yallappa, Cell No.9989083117. | 2,79,162/- | 5,10,000/- | -- | 69,791/- | 330/- | -- |
| 8 | 47 (SC) 288 Sft. | Kanaparthi Kotaiah, S/o K.Gopala Rao, Cell No.8897791861. | 5,58,324/- | 21,99,999/- | **32,00,000/-** | 1,39,581/- | 720/- | హెచ్చు టెండరుదారుడు |
| 9 | | Ittadi Ashok, S/o I.Raju, Cell No.9985650415. | 5,58,324/- | 20,01,999/- | **31,30,000/-** | 1,39,581/- | 720/- | 2వ టెండరుదారుడు |
| 10 | | Marlapudi Mohan Mithra, S/o M.Satyanandam, Cell No.9703551122. | 5,58,324/- | 7,89,999/- | **26,20,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 11 | | Nari Swarna Kumar, S/o N.Marku, Cell No.9063092097. | 5,58,324/- | 10,02,000/- | **25,00,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 12 | | Tokala Syam Kumar, S/o T.Ananda Rao, Cell No.9885677899. | 5,58,324/- | -- | **11,60,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 13 | | Thokala Vijaya Raju, S/o T.Koteswara Rao, Cell No.9912516999. | 5,58,324/- | 3/- | **8,85,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 14 | | Bunga Ramesh, S/o B.Veeraswamy, Cell No.7569623238. | 5,58,324/- | 11,50,000/- | -- | 1,39,581/- | 720/- | -- |
| 15 | | Jampana Srinivasa Rao, S/o J.Venkateswara Rao, Cell No.9848728499. | 5,58,324/- | 9,00,009/- | -- | 1,39,581/- | 720/- | -- |

ఇందుపై, బహిరంగ వేలము నందు షాపు నెం.26 (ST)నకు గరిక అమృత్ కౌర్ గారు రూ.35,80,000/-లతో మరియు షాపు నెం.47 (SC)నకు శ్రీ కనపర్తి కోటయ్య గారు రూ.32,00,000/-లతో హెచ్చు టెండరుదారులుగా నిలిచియున్నారు.

IGMC Stadium Complex నందలి షాపు నెం.26 (ST) & 47 (SC)లకు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, ఈ క్రింది పట్టికలో తెలిపిన విధముగా విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లింపులు చేయవలయును.

| వ. నం. | షాపు నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ. | చెల్లించిన EMD రూ. | చెల్లించవలసిన గుడ్ విల్ రూ. | చెల్లించవలసిన GST రూ. | చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ (6 నెలల అద్దె) రూ. | ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ను నగరపాలక సంస్థ, ఇంజనీరింగ్ విభాగమునకు నేరుగా చెల్లించవలయును రూ. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 26 (ST) | గరిక అమృత్ కౌర్ | 35,80,000/- | 69,791/- | 35,10,209/- | 6,44,400/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 1,980/- (నెల అద్దె రూ.330 X 6) | 15,000/- |
| 2 | 47 (SC) | కనపర్తి కోటయ్య | 32,00,000/- | 1,39,581/- | 30,60,419/- | 5,76,000/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 4,320/- (నెల అద్దె రూ.720 X 6) | 15,000/- |

కావున, IGMC Stadium Complex నందలి షాపు నెం.26 (ST)కు హెచ్చు టెండరుదారురాలైన గరిక అమృత్ కౌర్ గారికి మరియు షాపు నెం.47 (SC)ను హెచ్చు టెండరుదారుడైన శ్రీ కనపర్తి కోటయ్య గారికి నెలసరి అద్దె + అమలులో వున్న GST రేట్లతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N5-102034/2021 – E.No.49786)

7/131- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.27 (SC), షాపు నెం.25 (ST), షాపు నెం.6 (PHC) మరియు జనరల్ వారికి షాపు నెం.9, 13, 14, 29, 30, 35 & ఫస్ట్ ఫ్లోర్ నందలి షాపు నెం.FF1 షాపులను లీజుకు కేటాయించుటకు

ది.04-05-2025న దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.15-05-2025న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా, షాపు నెం.6 (PHC)నకు సింగిల్ టెండరు, షాపు నెం.13 (జనరల్)నకు సింగిల్ టెండరు దాఖలు చేసియున్నారు. షాపు నెం.9 (జనరల్)కు రెండు టెండర్లు, షాపు నెం.14 (జనరల్)నకు రెండు టెండర్లు మరియు షాపు నెం.27 (SC)నకు రెండు టెండర్లు దాఖలు చేసియున్నారు. టెండరు కమిటీ వారి ఆధ్వర్యములో సదరు షాపులకు నిర్వహించిన టెండరు-కం-బహిరంగ వేలములో షాపుల వారీగా టెండరుదారులు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 6 (PHC) 183.75 | Maadala Nagamma, D/o M.Venkatesh, Cell No.6281667893. | 1,36,512/- | 1,38,000/- | **1,40,000/-** | 35,000/- | 459/- | **Single Bidder** |
| 2 | 13 (General) 183.75 Sft. | Bodhanampati Srinivasarao, S/o B.Venkateswarlu, Cell No.9391332803. | 1,29,600/- | 1,30,500/- | **1,30,600/-** | 32,400/- | 3,600/- | **Single Bidder** |
| 3 | 9 (General) 183.75 Sft. | Madireddy Vijayadurga, W/o M.Obul Reddy, Cell No.8639877527. | 1,36,512/- | 1,42,000/- | **1,47,000/-** | 34,128/- | 3,792/- | 1st Highest Bidder |
| 4 | | Chinnam Ravi Sankar, S/o Ch. Venkata Swamy, Cell No.9441848007. | 1,36,512/- | 1,38,000/- | **1,45,000/-** | 35,000/- | 3,792/- | 2nd highest Bidder |
| 5 | 14 (General) 183.75 Sft. | Madireddy Obul Reddy, S/o M.Obula Reddy, Cell No.9246464701. | 1,29,600/- | **1,88,888/-** | 1,45,000/- | 32,400/- | 3,600/- | 1st Highest Bidder |
| 6 | | Bodhanampati Srinivasarao, S/o B.Venkateswarlu, Cell No.9391332803. | 1,29,600/- | 1,30,500/- | **1,43,000/-** | 32,400/- | 3,600/- | 2nd highest Bidder |
| 7 | 27 (SC) 78 Sft. | Ramakuri Sunil Kumar, S/o R.Venkateswara Rao, Cell No.9705326396. | 1,02,384/- | 1,05,000/- | **1,10,000/-** | 26,000/- | 195/- | 1st Highest Bidder |
| 8 | | Adimalla Praveen Chaitanya, S/o A.Madhu Babu, Cell No.9390346463. | 1,02,384/- | **1,03,000/-** | -- | 26,000/- | 195/- | 2nd highest Bidder |

పై పట్టిక నందు బహిరంగ వేలము నందు షాపు నెం.6 (PHC)నకు రూ.1,40,000/-లను మాదల నాగమ్మ గారు హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన సింగిల్ టెండరుదారురాలు, షాపు నెం.13 (జనరల్)నకు రూ.1,30,600/-లను శ్రీ బోధనంపాటి శ్రీనివాసరావు గారు హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన సింగిల్ టెండరుదారుడు, మరియు షాపు నెం.9 (జనరల్)నకు శ్రీమతి మాదిరెడ్డి విజయదుర్గ గారు రూ.1,47,000/-లతో హెచ్చు టెండరుదారురాలు, షాపు నెం.14 (జనరల్)నకు శ్రీ మాదిరెడ్డి ఓబుల్ రెడ్డి గారు సీల్డ్ టెండరు నందు రూ.1,88,888/-లతో హెచ్చు టెండరుదారులు మరియు షాపు నెం.27 (SC)నకు శ్రీ రామకూరి సునీల్ కుమార్ గారు రూ.1,10,000/-లతో హెచ్చు టెండరుదారులుగా నిలిచియున్నారు.

బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.6 (PHC), షాపు నెం.13 (జనరల్), షాపు నెం.9 (జనరల్), షాపు నెం.14 (జనరల్) & షాపు నెం.27 (SC)లకు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, ఈ క్రింది పట్టికలో తెలిపిన విధముగా విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లింపులు చేయవలయును.

| వ.నం. | షాపు నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ. | చెల్లించిన EMD రూ. | చెల్లించవలసిన గుడ్ విల్ రూ. | చెల్లించవలసిన GST రూ. | చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ ( 6నెలల అద్దె) రూ. | ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ను నగరపాలక సంస్థ ,ఇంజనీరింగ్ విభాగమునకు నేరుగా చెల్లించవలయును రూ. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 6(PHC) | మాదల నాగమ్మ | 1,40,000/- | 35,000/- | 1,05,000/- | 25,200/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 2,754/- (నెల అద్దె రూ.459 X 6) | 15,000/- |
| 2 | 13 (General) | శ్రీ బోధనంపాటి శ్రీనివాసరావు | 1,30,600/- | 32,400/- | 98,200/- | 23,508/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 21,600/- (నెల అద్దె రూ.3,600 X 6) | 15,000/- |
| 3 | 9 (General) | మాదిరెడ్డి విజయదుర్గ | 1,47,000/- | 34,128/- | 1,12,872/- | 26,460/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 22,752/- (నెల అద్దె రూ.3,792 X 6) | 15,000/- |
| 4 | 14 (General) | మాదిరెడ్డి ఓబుల్ రెడ్డి | 1,88,888/- | 32,400/- | 1,56,488/- | 34,000/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 21,600/- (నెల అద్దె రూ.3,600 X 6) | 15,000/- |
| 5 | 27 (SC) | రామకూరి సునీల్ కుమార్ | 1,10,000/- | 26,000/- | 84,000/- | 19,800/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 1,170/- (నెల అద్దె రూ.195 X 6) | 15,000/- |

కావున, బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.6 (PHC)కు సింగిల్ టెండరుదారురాలైన మాదల నాగమ్మ గారికి, షాపు నెం.13 (జనరల్)కు సింగిల్ టెండరుదారుడైన శ్రీ బోధనంపాటి శ్రీనివాసరావు గారికి, షాపు నెం.9 (జనరల్)ను హెచ్చు టెండరుదారురాలైన శ్రీమతి మాదిరెడ్డి విజయదుర్గ గారికి, షాపు నెం.14 (జనరల్)ను హెచ్చు టెండరుదారుడైన శ్రీ మాదిరెడ్డి ఓబుల్ రెడ్డి గారికి మరియు షాపు నెం.27 (SC)ను హెచ్చు టెండరుదారుడైన శ్రీ రామకూరి సునీల్ కుమార్ గారికి నెలసరి అద్దె + అమలులో వున్న GST రేట్లతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N5-120862/2024 – E.No.75912)

8/132- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 34వ డివిజన్ నందు ఇటీవల 5వ లైను నందు BT రోడ్డు వేసియున్నారు. ఆ రోడ్డుకు రెండు ప్రక్కల రోడ్డు వైడనింగ్ భాగంలో పేవర్ బ్లాక్స్ వేయవలసినదిగా 34వ డివిజన్ కార్పొరేటర్ గారు కోరియున్నారు. కావున దీనికై అంచనాలు తయారు చేయవలసినదిగా ఉన్నత అధికారులు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2024-25 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.38,59,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 34వ డివిజన్ 5వ లైను నందు రోడ్డు వైడనింగ్ భాగంలో పేవర్ బ్లాక్స్ 586 మీటర్లు వెడల్పు 3 మీటర్లు. | 38.59 |

అంచనా విలువ రూ.38.59 లక్షల రూపాయలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-101150/2025)

9/133- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం. G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము అస్సెస్స్ మెంట్ నెం. 1073213748 నకు ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా శ్రీ యల్.నారాయణరావు, మాజీ సైనిక ఉద్యోగి కోరియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తిపన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను.
(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ దిగువున తెలిపిన మాజీ సైనిక ఉద్యోగి ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ ధాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికుడు వారి భవనము నందు సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దె దారులకు ఇచ్చి యుండలేదు.

**EX-SERVICEMAN PROPERTY TAX EXEMPTION AS ON 01-04-2025**

| Sl.No. | File No. | Name (Sarvasri) | Assessment No. | Ward No. | Present Half Year Tax Rs. |
|---|---|---|---|---|---|
| 1 | A5-106069/2025 | Sri L.Narayana Rao | 1073213748 | 52 | 488/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పై తెలిపిన అస్సెస్స్ మెంటుకు ఆస్తిపన్ను01-04-2025 నుండి మినహాయింపు ఇచ్చు విషయములో స్థాయి సంఘము వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(RC.AC2/ A5-106069/2025)

10/134- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం. G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020. ప్రకారము అస్సెస్స్ మెంట్ నెం. 1073255306 నకు ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా శ్రీమతి షేక్ సఫియ భర్త శ్రీ షేక్ అబ్దుల్ ఖాదర్ బాషా, మాజీ సైనిక ఉద్యోగి కోరియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తిపన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను.

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ దిగువున తెలిపిన మాజీ సైనిక ఉద్యోగి ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ ధాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికుడు వారి భవనము నందు సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

**EX-SERVICEMAN PROPERTY TAX EXEMPTION AS ON 01-04-2025**

| Sl.No | File No | Name (Sarvasri) | Assessment No | Ward No | Present Half Year Tax Rs. |
|---|---|---|---|---|---|
| 1 | A5-106751/2025 | Smt Sk.Safia W/o Sk.Abdul Khadar Basha | 1073255306 | 52 | 2741/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పై తెలిపిన అసెస్మెంట్ కు ఆస్తిపన్ను 01-04-2025 నుండి మినహాయింపు ఇచ్చు విషయములో స్థాయి సంఘము వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(RC.AC2/ A5-106751/2025)

11/135- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ 3 ఇంజనీరింగ్ సెక్షన్ పరిధిలోని పలు వార్డులలో దిగువ తెలిపిన కారణములతో నీటి కుళాయి కనెక్షన్లు మీటర్ కనెక్షన్లు మరియు సీవరేజి కనెక్షన్లు తొలగించడమైనది.

పుష్కర ఘాట్ నిర్మాణ సమయంలో తొలగించిన ఇండ్లు, రామలింగేశ్వర నగర్ నుండి కృష్ణలంక వరకు కృష్ణా నది ఒడ్డున నిర్మించిన రిటైనింగ్ వాల్ నిర్మాణ సమయంలో తొలగించిన ఇంటి అసెస్మెంట్లు, 2018 లో కుళాయి మేళ సమయంలో డబ్బులు కట్టి కనెక్షన్ పొందనివారికి నీటి పన్ను వచ్చుచున్నది.

మీటర్ కనెక్షన్ తీసుకొనుట వలన పాత పన్ను మరియు కొత్త మీటర్ మీదను కలిపి రెండు నీటి పన్నులు వచ్చుచున్నవి, డబుల్ అసెస్మెంట్లు అనగా ఖాళీ స్థలము పన్ను రద్దు పరచకుండా ఇంటి పన్ను విధించుట, ఇంటి పన్ను రద్దు పరచకుండా ఖాళీ స్థలము పన్ను విధించుట మరియు అసెస్మెంట్ నెంబర్ వుండగా అదే ఇంటికి వేరే అసెస్మెంట్ నెంబరు విధించుట మరియు “0” ప్లింత్ ఏరియా అసెస్మెంట్లు పొందనివారికి పన్ను వచ్చుచున్నది.

నగరపాలక సంస్థ పన్నుల డేటా బేస్ నందు పైన తెలిపిన పన్నులు విధించబడినవి. పైన తెలిపినటువంటి వివిధ కారణముల చేత చాలా కాలము నుండి వసూలు కాకుండా ఉన్నవి. ప్రస్తుతం G.O.Ms.No.198,dt.24-11-2020 ప్రకారం రెంటల్ వాల్యూ సిస్టం నుండి కాపిటల్ వాల్యూ సిస్టమ్‌కు మార్పు చేయుటకు గాను ఆఫీసు రికార్డుల నందు డేటా వ్యారిఫికేషన్ చేసుకొనవలసినదిగా CDMA వారు సూచించినందున. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారం కమిషనర్ గారు, తమ అభిప్రాయముతో వసూలుకు సాధ్యము కాని పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో రద్దు పరచవచ్చును. కావున వసూలుకు సాధ్యము కాని తొలగించబడిన ఇండ్ల తాలూకా అసెస్మెంట్లు యొక్క వాటర్ టాప్ ,వాటర్ మీటర్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్లు. ఈ క్రింద పట్టిక నందు చూపిన విధముగా కలవు.

| Particulars | No of Connections | AMOUNT |
|---|---|---|
| Water Tap | 452 | 73,63,607 |
| Water Meter | 152 | 25,02,288 |
| UGD Connections | 59 | 16,80,040 |
| **TOTAL** | 663 | 1,15,45,935 |

కావున పైన పట్టిక నందు వసూలుకు సాధ్యము కాని కుళాయి కనెక్షన్లు – 452 రూ.73,63,607/-, వాటర్ మీటర్ టాప్ కనెక్షన్ -152 రూ.25,02,288/-, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ – 59 రూ.16,80,040, మొత్తం 663 అసెస్మెంట్లు యొక్క డిమాండ్ రూ 1,15,45,935/-లు రద్దు పరచవలసియున్నది. సదర్ డిమాండ్ రద్దు పరచుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి ఆమోదం కొరకు ఉంచటమైనది.
(వివరముల పట్టికలు జత పరచడమైనది)
(ఆర్.సి.ఈఈ.III.నెం.111913/2022)

12/136- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-2 ప్రాంతంలోని ప్రకాష్ నగర్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌లో 1No 200HP, 2No's 80HP మరియు 2No's 50HP డ్రై పిట్ వర్టికల్ డ్రైవ్ (DVD) నాన్-క్లాగ్ మురుగునీటి పంపు సెట్‌లను చాలకాలము క్రింద ఏర్పాటు చేసినారు. అలాగే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగముగా పరీవాహక ప్రాంత గృహాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన భారీ వర్షాలు మరియు గాలుల కారణంగా విద్యుత్తు అంతరాయం ఏర్పడవచ్చు విద్యుత్ వైఫల్యాల సమయంలో పంపు సెట్లు పనిచేయవు మరియు వర్షపు నీరు మరియు మురుగునీరు పొంగి ప్రవహిస్తుందని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు.

దీనిపై ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల ప్రకారం పైన పేర్కొన్న పంపు సెట్‌లను నిర్వహించడానికి తగిన డీజిల్ జనరేటర్ సెట్‌ను ఏర్పాటు చేయుటకు 200KVA డీజిల్ జనరేటర్ సెట్, డీజిల్ ఇంజిన్, ఆల్టర్నేటర్ మరియు ప్యానెల్ బోర్డ్ కోసం కాపర్ ప్లేట్ ఎర్తింగ్, సింగిల్ కోర్ 240 చదరపు mm కేబుల్, బేస్మెంట్ కాంక్రీట్ & ప్లాస్టరింగ్ మొదలైన వాటిని ప్రకాష్ నగర్ డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ వద్ద ఆటో మెయిన్స్ ఫెయిల్యూర్ (AMF) ప్యానెల్‌తో 200KVA డీజిల్ జనరేటర్ సెట్ యొక్క సరఫరా ఇన్‌స్టాలేషన్ టెస్టింగ్ మరియు కమీషన్ కోసం 2024-25 SSR రేట్లు మరియు స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా తయారు చేసిన అంచనా GST@18%, Qc@0.181%, Qc@18%పై GST మరియు NAC@0.1%తో సహా రూ.33,10,000/-లుగా వచ్చిన మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-109016/2025)

13/137- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-2 ప్రాంతంలోని కండ్రిక డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌లో 1 No. 50HP, 2 Nos. 30 HP మరియు 2 Nos. 15 HP నాన్-క్లాగ్ మురుగునీటి పంపు సెట్‌లను చాలకాలము క్రింద ఏర్పాటు చేసినారు. అలాగే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో బాగముగా పరీవాహక ప్రాంత గృహాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన భారీ వర్షాలు మరియు గాలుల కారణంగా విద్యుత్తు అంతరాయం ఏర్పడవచ్చు విద్యుత్ వైఫల్యాల సమయంలో పంపు సెట్లు పనిచేయవు మరియు వర్షపు నీరు మరియు మురుగునీరు పొంగి ప్రవహిస్తుందని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు.

దీనిపై ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల ప్రకారం పైన పేర్కొన్న పంపు సెట్‌లను నిర్వహించడానికి తగిన డీజిల్ జనరేటర్ సెట్‌ను ఏర్పాటు చేయుటకు 200KVA డీజిల్ జనరేటర్ సెట్, డీజిల్ ఇంజిన్, ఆల్టర్నేటర్ మరియు ప్యానెల్ బోర్డ్ కోసం కాపర్ ప్లేట్ ఎర్తింగ్, సింగిల్ కోర్ 240 చదరపు mm కేబుల్, బేస్మెంట్ కాంక్రీట్ & ప్లాస్టరింగ్ మొదలైన వాటిని కండ్రిక డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ వద్ద ఆటో మెయిన్స్ ఫెయిల్యూర్ (AMF) ప్యానెల్‌తో 200KVA డీజిల్ జనరేటర్ సెట్ యొక్క సరఫరా ఇన్‌స్టలేషన్ టెస్టింగ్ మరియు కమీషన్ కోసం 2024-25 SSR రేట్లు మరియు స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా తయారు చేసిన అంచనా GST@18%, Qc@0.181%, Qc@18%పై GST మరియు NAC@0.1%తో సహా రూ.33,90,000/-లుగా వచ్చిన మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-109015/2025)

14/138- విజయవాడ నగరపాలక సంస్థ వాహనముల డిపో యందు శ్రీ సయ్యద్ శేషావలి, APCOS ID: 105568204 అవుట్ సోర్సింగ్ డ్రైవర్ గా పనిచేస్తూ ది.09-11-2024వ తేదిన అనారోగ్య కారణముగా మరణించినారు.

కావున శ్రీమతి సయ్యద్ అయేషా, W/o. శ్రీ సయ్యద్ శేషావలి గారికి ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం ఎక్స్ గ్రేషియా క్రింద రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు) కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు స్థాయి సంఘం వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.వి1-102433/2025)

15/139- విజయవాడ నగరపాలక సంస్థ వాహనముల డిపో యందు శ్రీ ఆళ్ళ కేశవ రెడ్డి, APCOS ID: 105747723 అవుట్ సోర్సింగ్ డ్రైవర్ గా పనిచేస్తూ ది.05-03-2024వ తేదిన అనారోగ్యముతో మరణించినారు.

కావున శ్రీమతి ఆళ్ళ రేఖారాణి, W/o. శ్రీ ఆళ్ళ కేశవ రెడ్డి గారికి ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం ఎక్స్ గ్రేషియా క్రింద రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు) కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు స్థాయి సంఘం వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.వి1-110628/2025)

16/140- శ్రీమతి కొక్కిలిగడ్డ సురేఖ గారు తన అర్జీ నందు తన భర్త గారైన శ్రీ కొక్కిలిగడ్డ V.C.S.N.వర్మ, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్., కోడ్ నెం.6523 వారు విజయవాడ నగరపాలక సంస్థలో సర్కిల్-I ఇంజినీరింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:03-05-2025న మరణించినారని తన భర్త గారికి రావలసిన డెత్ బెనిఫిట్స్ ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు, శ్రీ కొక్కిలిగడ్డ V.C.S.N.వర్మ, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్., వారు సర్కిల్-I ఇంజినీరింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:03-05-2025న మరణించినందున 1) మరణధృవీకరణ పత్రము, 2) ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ 3) నోటరీ అఫిడవిట్స్ మొదలగు సర్టిఫికెట్స్ అన్నీ శ్రీమతి కొక్కిలిగడ్డ సురేఖ గారు వారి అర్జీతో పాటు సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము సదరు NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees ది:25-11-1993నకు ముందు అపాయింట్ కాబడిన యెడల మరియు వారు సర్వీసులో ఉండి చనిపోయిన దిగువ పేర్కొన్న మరణ లాభములు చెల్లించుటకు సదరు జి.ఓ. నందు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

1) మట్టిఖర్చులు -రూ. 15,000/-
2) ఎక్స్ గ్రేషియా - రూ.2,00,000/-

సదరు మరణించిన ఉద్యోగి ది:20-11-1988న అపాయింటుమెంటు అయినట్లుగా NMR ఫైలు నందు లభ్యమైన ఆధారములను బట్టి తెలుస్తుంది (అనగా ది:25-11-1993కు పూర్వము) కావున సదరు జి.ఓ. ప్రకారము పైన తెలిపిన మరణ లాభములు మరణించిన శ్రీ కొక్కిలిగడ్డ V.C.S.N.వర్మ, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్ భార్య అయిన శ్రీమతి కొక్కిలిగడ్డ సురేఖ గారికి చెల్లించుటకుగాను పరిశీలనార్ధము ఉంచడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.71, తేది:22-06-2019న జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

కావున, మట్టిఖర్చులు రూ.15,000/-లు మరియు ఎక్స్ గ్రేషియా రూ.2,00,000/-లు వెరసి మొత్తము రూ.2,15,000/-లను (అక్షరాల రెండు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే) లేటు కొక్కిలిగడ్డ V.C.S.N.వర్మ, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్ వారి భార్యయైన శ్రీమతి కొక్కిలిగడ్డ సురేఖ గారికి చెల్లించుటకుగాను స్థాయి సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-110485/2025 E.No.94682)

17/141- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు గల ఐదు ఫిల్టరేషన్ ప్లాంట్స్ (5 యం.జి.డి. (పాతది), 5 యం.జి.డి. (క్రొత్తది), 8 యం.జి.డి., 11 యం.జి.డి., మరియు 16 యం.జి.డి.) మొత్తము 45 MGD (204.57 MLD) యొక్క సామర్ధ్యముతో పనిచేయుచున్నవి. దీనిలోని భాగముగా నీటిలోని టర్బిడిటి తగ్గించటానికి ఆలమ్ (పటిక) ను వినియోగించి టర్బిడిటి తొలగించుట జరుగుచున్నది. సాధారణ రోజుల్లో టర్బిడిటీ స్థాయిలను బట్టి ఆలమ్ యొక్క వినియోగం 0.75 M.T నుండి 1 M.T వరకు ఉంటుంది. కానీ వర్షాకాలంలో మరియు వరద వచ్చినప్పుడు కృష్ణా నదిలోని నీటిలో టర్బిడిటి ఎక్కువ వుండటం జరుగుతున్నది. దీనివలన నీటిలోని టర్బిడిటి సుమారుగా 100 NTU నుండి 300 NTU వరకు ఉండవచ్చును మరియు ఆలమ్ యొక్క వినియోగము రోజుకు 5 MT నుండి 8 MT వరకు నీటిలోని టర్బిడిటికి తగ్గట్టుగా వినియోగించ వలసియున్నది. ప్రస్తుతం హెడ్ వాటర్ వర్క్స్ నందు గల ఆలమ్ పటిక యొక్క నిల్వ 120 M.T ఉంది. ఇప్పుడు వున్న టర్బిడిటికి తగ్గటుగా దీనిని ౩౦ రోజులు వరకు వాడవచ్చును. ఇది కాకుండా రాబోవు వర్షాకాలములో 300 MT వరకు ఆలమ్ అవసరమగును.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ నకు అవసరమైయున్న 300 మెట్రిక్ టన్నుల ఆలమ్ (పటిక) నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.44,03,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2025-2026 బడ్జెట్ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-111211/2025)

18/142- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, తేది.23.01.2023 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయి సంఘము వారి అనుమతి తీసుకోనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O. నోటు Rc.E.O.A.No.22/2018, తేది.06-10-2023 & 12-07-2024 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయి సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకోనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ పార్క్స్ సెక్షన్ ఇంజనీరింగ్ విభాగము నందు పరిపాలనా అవసరము దృష్ట్యా 2025-26 సంవత్సరంలో (14-05-2025 నుండి 30-06-2025) వరకు రూ.5.00 లక్షల లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 40 అత్యవసర పనుల వివరములు తయారుచేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ పార్క్స్ సెక్షన్ ఇంజనీరింగ్ విభాగము నందు 14-05-2025 నుండి 30-06-2025 వరకు పరిపాలనా అవసరము దృష్ట్యా నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 40 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయి సంఘము వారి ర్యాటిఫికేషన్ ఆమోదము కొరకు ఉంచటమైనది.
(Rc.E3-PD3(Parks)-111297/2025)

19/143- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 30వ డివిజన్ లో గల బుడమేరు కాలువ నందు బుడమేరు వంతెన నుండి DP Station వరకు గల కట్టను సుందరీకరణ మరియు అభివృధి చేయవలిసినదిగా ఉన్నతాధికారులు ఆదేశించియున్నారు.

పైన పేర్కొనబడిన బుడమేరు కాలువ కట్ట సుందరీకరణ కొరకు ప్రతిపాదనను రూ..46.90 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development and Beutification of Budameru canal bund from Budameru Bridge to Dp Station in circle-II area. | 46.90 |

పైన పేర్కొన బడిన పనికి గాను అంచనా విలువ రూ.46.90 లక్షలు సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారిని కోరడమైనది.
(Rc.E3 – PD-III (Parks) – 112843/2025)

20/144- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I పరిధిలో 42వ డివిజన్ లో హెచ్.బి కాలనీ నందు గల ఎస్.టి.పి పార్క్ మరమత్తులు మరియు అభివృద్ధి చేయవలసిందిగా ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నత అధికారులు ఆదేశించియున్నారు.

పైన పేర్కొనబడిన పార్కునకు వాకింగ్ ట్రాక్ మరమత్తులు, సీటింగ్ ఏరియా పేవర్స్, ప్లే ఏరియా నందు శ్యాండ్, కాంపౌండ్ వాల్ గ్యాప్స్ నిర్మించుట, పెయింటింగ్స్ మరియు గ్రీనరీ ఏర్పాటు చేసి అభివృద్ధి కొరకు రూ.37.00 లక్షలతో అంచనాలు తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Repairs and Improvements of STP Park at HB colony in 42 division, Circle-1 area. | 37.00 |

పైన పేర్కొన బడిన పనికి గాను అంచనా విలువ రూ.37.00 లక్షలు సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3 – PD-III (Parks) – 111293/2025)

21/145- విజయవాడ నగరపాలక సంస్థ, పబ్లిక్ హెల్త్ సెక్షన్ లో పర్మినెంటు, టైంస్కేలు/ NMR సిబ్బంది, APCOS సిబ్బంది మొత్తము 1560 మంది పురుషులు మరియు 2478 మంది స్త్రీలు పనిచేయుచున్నారు.

ఈ క్రమములో స్వచ్ఛ సర్వేక్షన్ -2024-2025 సూపర్ స్వచ్ఛ లీగ్ - Million Plus Cities > 10 Lakhs population కేటగిరిలో విజయవాడ నగరపాలక సంస్థ అవార్డు సాధించినది. కావున గౌరవ మేయర్ గారు మరియు కమీషనర్ గారు పైన తెలిపిన సిబ్బంది మొత్తానికి ప్రోత్సాహకరముగా ఒక జత బట్టలు ఇచ్చుటకు నిర్ణయించినారు.

కావున పై తెలిపిన విధముగా పురుషులకు ఒక జత ఖాకీ కలర్ యూనిఫారము మరియు మహిళా సిబ్బందికి ఒక చీర మరియు బ్లౌజ్ ఇచ్చుటకు గాను అధికారుల ఆదేశములు మేరకు ప్రభుత్వ సంస్థల నుండి కొటేషన్ ను తీసుకొని అంచనాలను తయారుచేయడమైనది. అంచనాలను తయారుచేయగా రూ.49.05 లక్షలు వచ్చియున్నది.

కావున ప్రభుత్వ సంస్థల నుండి అనగా APCO, Andhra Pradesh Handicrafts Development Corporation Ltd (Lepakshi) and The Krishna District Co-Operative Marketing Society LTD., Vijayawada వారి యొక్క స్టాక్ లభ్యతను బట్టి కొనుగోలు చేయుటకుగాను మరియు అందులకు అగు అంచనాలు సుమారుగా రూ.49.05 లక్షలు పరిపాలన ఆమోదము మరియు నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను, స్థాయి సంఘం వారి అనుమతిని కోరుతూ తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు ఉంచడమైనది.
(ఆర్.సి.వి.1-112643/2025)

22/146- విజయవాడ నగరపాలక సంస్థ, ఇంజనీరింగ్, ఉద్యానవన మరియు టౌన్ ప్లానింగ్ శాఖలలో పర్మినెంటు, టైం స్కేలు/ NMR సిబ్బంది, APCOS సిబ్బంది మొత్తము 1678 మంది పురుషులు మరియు 256 మంది స్త్రీలు పనిచేయుచున్నారు.

ఈ క్రమములో స్వచ్ఛ సర్వేక్షన్ -2024-2025 సూపర్ స్వచ్ఛ లీగ్ - Million Plus Cities > 10 Lakhs population కేటగిరిలో విజయవాడ నగరపాలక సంస్థ అవార్డు సాధించినది. కావున గౌరవ మేయర్ గారు మరియు కమీషనర్ గారు పైన తెలిపిన సిబ్బంది మొత్తానికి ప్రోత్సాహకరముగా ఒక జత బట్టలు ఇచ్చుటకు నిర్ణయించినారు.

కావున పై తెలిపిన విధముగా పురుషులకు ఒక జత ఖాకీ కలర్ యూనిఫారము మరియు మహిళా సిబ్బందికి ఒక చీర మరియు బ్లౌజ్ ఇచ్చుటకు గాను అధికారుల ఆదేశములు మేరకు ప్రభుత్వ సంస్థల నుండి కొటేషన్ ను తీసుకొని అంచనాలను తయారుచేయడమైనది. అంచనాలను తయారుచేయగా రూ.23.04 లక్షలు వచ్చియున్నది.

కావున ప్రభుత్వ సంస్థల నుండి అనగా APCO, Andhra Pradesh Handicrafts Development Corporation Ltd (Lepakshi) and The Krishna District Co-Operative Marketing Society LTD., Vijayawada వారి యొక్క స్టాక్ లభ్యతను బట్టి కొనుగోలు చేయుటకుగాను మరియు అందులకు అగు అంచనాలు సుమారుగా రూ.23.04 లక్షలు పరిపాలన ఆమోదము మరియు నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను, స్థాయి సంఘం వారి అనుమతిని కోరుతూ తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి.వి.1-112642/2025)

23/147- విజయవాడ నగరపాలకసంస్థ పరధిలో సర్కిల్-3 ప్రాంతంలోని రామలింగేశ్వర నగర్‌లో 20MLD STP చాల కాలము క్రితము ఏర్పాటు చేయబడినది. ఈ 20MLD STP నుంచి చలసాని నగర్, కృష్ణలంక, ఫిల్మ్ కాలనీ మరియు YV రావు డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ల నుండి భూగర్భ మురుగునీటిని శుద్ధి చేసిన తర్వాత శుద్ధి చేసిన నీటిని గ్రావిటీ పైపు లైన్ ద్వారా రామలింగేశ్వర నగర్ వద్ద కృష్ణా నది లో కలుస్తుంది. ప్రస్తుతం కృష్ణా నది ఎగువ పరీవాహక ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నందున, ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి మట్టం గరిష్ట నిల్వ సామర్థ్యాన్ని చేరుకునే అవకాశము ఉన్నందున, నీటిపారుదల శాఖ వారు అదనపు నీటిని దిగువకు విడుదల చేయు సమయములో కృష్ణా నది రిటైనింగ్ వాల్ వెంబడి ఉన్న గట్టు ప్రాంతాలు తీవ్రమైన వరదలకు గురి అవుతాయి. దీనివలన రిటైనింగ్ వాల్ వెంబడి ఉన్న డ్రెయిన్ అవుట్‌లెట్‌లు మూసివేయబడతాయి, దీని వలన రామలింగేశ్వర నగర్‌లో 20MLD STP లో శుద్ధి చేయబడిన నీరు నిలిచిపోతుంది, వీటిని డీవాటరింగ్ చేయవలసి ఉంటుంది.

దీనిపై ఉన్నత అధికారుల సూచనల ప్రకారం, కృష్ణా నది వరదల సమయంలో బ్యాక్‌ఫ్లో మరియు శుద్ధి చేయబడిన నీటిని పంపింగ్ చేయడానికి రామలింగేశ్వరనగర్ 20 MLD STPకి అవసరమైన ఉపకరణాలతో 2Nos 40HP హై డిశ్చార్జ్ సబ్‌మెర్సిబుల్ నాన్-క్లాగ్ మురుగునీటి పంపు సెట్‌ల సరఫరా మరియు నిర్మాణం" కోసం SSR 2025-26 మరియు స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా తయారు చేసిన అంచనా GST, Qc, మరియు NAC తో సహా అన్ని పన్నులతో కలిపి రూ.38,00,000/- గా వచ్చిన మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.ఇ3-111331/2025)

24/148- విజయవాడ నగరపాలక సంస్థ సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-06-2025 నుండి ది.30-06-2025వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.
నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

F.C

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె.ప్రభుదాస్,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది:22-08-2025**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.28-07-2025 సోమవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,
22/8/25
సెక్రటరీ i/c.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
కమీషనరు గారి టేబుల్ నకు.

22.8.25

**ది.28-07-2025న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 125 | ధృవీకరించడమైనది. |
| 2 / 126 | ఆమోదించడమైనది. |
| 3 / 127 | ఆమోదించడమైనది. |
| 4 / 128 | వాయిదా వేయడమైనది. |
| 5 / 129 | ఆమోదించడమైనది. |
| 6 / 130 | వాయిదా వేయడమైనది. |
| 7 / 131 | వాయిదా వేయడమైనది. |
| 8 / 132 | ఆమోదించడమైనది. |
| 9 / 133 | ఆమోదించడమైనది. |
| 10 / 134 | ఆమోదించడమైనది. |
| 11 / 135 | ఆమోదించడమైనది. |
| 12 / 136 | ఆమోదించడమైనది. |
| 13 / 137 | ఆమోదించడమైనది. |
| 14 / 138 | ఆమోదించడమైనది. |
| 15 / 139 | ఆమోదించడమైనది. |
| 16 / 140 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 17 / 141 | ఆమోదించడమైనది. |
| 18 / 142 | ఆమోదించడమైనది. |
| 19 / 143 | ఆమోదించడమైనది. |
| 20 / 144 | ఆమోదించడమైనది. |
| 21 / 145 | ది పశ్చిమ గోదావరి జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, ఏలూరు వారు కలర్ డ్రెస్ లు, చీరలు మరియు బ్లౌజ్ లను మిగతా వారి కంటే తక్కువ ధరకు సరఫరా చేయగలమని మౌకికముగా తెలియపరచియున్నారు. కనుక వారి వద్ద నుండి కొటేషన్స్ స్వీకరించిన తదుపరి ఎవరైతే తక్కువ ధరకు కొటేషన్ ఇచ్చియున్నారో వారి వద్ద మాత్రమే కొనుగోలు చేయుటకు అనుమతించుచూ తీర్మానించడమైనది. |
| 22 / 146 | ది పశ్చిమ గోదావరి జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, ఏలూరు వారు కలర్ డ్రెస్ లు, చీరలు మరియు బ్లౌజ్ లను మిగతా వారి కంటే తక్కువ ధరకు సరఫరా చేయగలమని మౌకికముగా తెలియపరచియున్నారు. కనుక వారి వద్ద నుండి కొటేషన్స్ స్వీకరించిన తదుపరి ఎవరైతే తక్కువ ధరకు కొటేషన్ ఇచ్చియున్నారో వారి వద్ద మాత్రమే కొనుగోలు చేయుటకు అనుమతించుచూ తీర్మానించడమైనది. |
| 23 / 147 | ఆమోదించడమైనది. |
| 24 / 148 | రికార్డు చేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

22/8/25

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

22/8/25

22.8.25

ఎజెండా లోని 24 / 148 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-06-2025 నుండి 30-06-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 01-06-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-06-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 6,08,73,302 | 16,48,13,183 | 22,56,86,485 | 12,88,02,955 | 9,68,83,530 |
| b | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 33,86,24,203 | 9,57,67,445 | 43,43,91,648 | 9,30,02,960 | 34,13,88,688 |
| 2 | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 0 | 0 | 0 | 0 | 0 |
| 3 | అమృత్ పధకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 5,61,41,050 | 0 | 5,61,41,050 | 0 | 5,61,41,050 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 196,86,87,341 | 0 | 196,86,87,341 | 0 | 196,86,87,341 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 8,60,591 | 0 | 8,60,591 | 0 | 8,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్లు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 16,06,651 | 0 | 16,06,651 | 0 | 16,06,651 |
| 9 | బుడమేరు ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ | 0 | 30,05,39,473 | 30,05,39,473 | 0 | 30,05,39,473 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-06-2025 నుండి 30-06-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 01-06-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-06-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 10 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |
| 11 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 1,24,751 | 0 | 1,24,751 | 0 | 1,24,751 |
| 12 | జాతీయ పట్టణ జీవనోపాధి పధకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |
| 13 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 14 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 16 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 39,34,523 | 0 | 39,34,523 | 0 | 39,34,523 |
| 17 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |
| 18 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 19 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 20 | స్వచ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 21 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 22 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 23 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | 0 | 50,60,788 | 0 | 50,60,788 |
| 24 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 25 | దుర్గగుడి అభివృద్ధి నిధులు (దసరా మెయిన్ టెన్స్) | 27,03,143 | 0 | 27,03,143 | 0 | 27,03,143 |

| 01-06-2025 నుండి 30-06-2025 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | (3) |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 20,55,61,626 |
| 2 | ఇతర పన్నులు | 2,93,74,225 |
| 3 | ఇతరములు | 2,56,44,777 |
| | **మొత్తం** | **26,05,80,628** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 5,55,20,877 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 29,95,791 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మరియు కో ఆప్టేడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,49,800 |
| 4 | జీత భత్యములు | 18,23,943 |
| 5 | ఇ.ఎస్.ఐ చెల్లింపులు | 3,93,467 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 26,99,886 |
| 7 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 26,98,694 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 7,81,881 |
| 9 | లుబ్రికేంట్ ఆయిల్ కొనుగోలు | 9,27,472 |
| 10 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 2,92,433 |
| 11 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,47,000 |
| 12 | పి. అర్.ఒ. గౌరవ వేతనము | 39,700 |
| 13 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 7,68,790 |
| 14 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 2,246 |
| 15 | లీగల్ సెల్ "సీ" బిల్లులు | 1,81,000 |
| 16 | ఇంజనీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,02,498 |
| 17 | క్లాప్ వాహనములకు చెల్లింపులు | 1,00,00,000 |
| 18 | స్పోర్ట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 70,000 |
| 19 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,24,570 |
| 20 | Exgratia చెల్లింపులు | 6,00,000 |
| 21 | పెట్రోల్ కొనుగోలు | 10,76,076 |
| 22 | పోస్టల్ చార్జెస్ | 9,000 |
| 23 | ఫనరల్ చార్జెస్ | 30,000 |
| 24 | టెలిఫోన్ బిల్లులు | 2,81,104 |
| 25 | CPS ఎంప్లాయిస్ షేర్ | 92,680 |
| 26 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,66,53,409 |
| 27 | జి.పి.ఎఫ్ చెల్లింపులు | 50,00,000 |
| 28 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 19,44,562 |
| 29 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 2,76,076 |
| 30 | SBI లోన్ వడ్డీ చెల్లింపులు | 2,25,20,000 |
| | **మొత్తము** | **12,88,02,955** |

(4)

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 01-06-2025 నుండి 30-06-2025 వరకు పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| **వ.నెం.** | **వివరములు** | **మొత్తం (రూ.)** |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 9,30,02,960 |
| | **మొత్తము** | **9,30,02,960** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

25/7/2025

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

H3/C
25.7.25